### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం:11

# ఆత్మావేశము (లేక) ప్రేరేపణ

## (INSPIRATION)

అక్షరము చంపును గాని ఆత్మ జీవింపచేయును (11 కొరింధీ 3:6)

దీనిని గురించి దేవుని ప్రవక్త ఏమి చెప్పాడో విందాము :

అది సత్యమని చెప్పుటకు, నా ఆత్మను ఇష్టపూర్వకముగా ఏ కనుబడెడి వాక్యముపైననూ (బైబిల్) వుంచుదును. అది దేవుని ఆత్మావేశముతో కూడిన దేవుని వాక్యమని నేను నమ్ముచును. మరియు దానిలోని ప్రతిమాట ఆత్మావేశముతో కూడినదని నేను నమ్ముదును (11 పేతురు 1:20-21). నేను ఏసమయములోనైనా దేవుని వాక్యముపై మరియు ఆయన వాగ్దానములపై నమ్మకమును కలిగియుండుటకు ఇష్టపడుచున్నాను. ఏలయనగా అది సత్యము.

దేవుని వాక్యము ప్రేరేపించబడిన విశ్వాసియొక్క ఫలభరితమైన నేలలో ఉంచబడినపుడు (మత్తయి 13:23) అది ఏమి చేయునని దేవుడు చెప్పియున్నాడో ఖచ్చితముగా దానిని అది ఉత్పత్తి చేయును, కారణము అది తప్పిపోదు. అది దేవుని నిత్యమైన వాక్యమైయున్నది. ప్రజలను వేర్కల్పవలసియున్నది. వాక్యము స్వీకరించబడినపుడు దేనిలోనికో మనము తేబడివలసియున్నది. (అ?కా? 2:41). అదే ప్రేరేపణ. మారు మనస్సులేనపుడు, మనిషి సరైన స్థితిలో ఉండదు, అతడు మొదటగా ప్రేరేపించబడనంతవరకు అతడు వాక్యమును స్వీకరించే స్థితిలో ఉండదు.

పేతురును చూడండి. అక్కడ అతడు చెప్పాడు, 'మనుష్యకుమారుడు ఎవరని ప్రజలు చెప్పుకొనుచున్నారు? అని వారన్నారు (మత్తయి 16:13-18). 'కొందరన్నారు. నీవు బాప్తిస్మమిచ్చు యోహానువు. ఇతరులు అన్నారు, నీవు ఏలీయావు, మరొకొందరు నీవు యిర్మీయావు అన్నారు మరి కొందరు నీవు రావలసిన ప్రవక్తవు అన్నారు'.

కానీ, యేసు జవాబిస్తూ అన్నాడు. 'నేనెవడనని నీవనుకొనుచున్నావు' చూశారా! రక్షణ ఎవరో ఆలోచించే దానిమీద ఆధారపడిలేదు. అది నీవు ఆయన గురించి ఏమనుకొనుచున్నావు. అనే దానిపై ఆధారపడియుంది. అలానే దైవిక స్వస్థత కూడా విమర్శకులు బిఏమనుకొనుచున్నారు? లేక సంఘము ఏమనుకొనుచున్నది అనే దానిపై ఆధారపడిలేదు. అది ప్రేరేపించబడిన దేవుని వాక్యమునందు, నీపరిపూర్ణ విశ్వాసముపై మరియు నీవు దానిని చేయుటకు ఎలా ప్రేరేపించబడ్డావు అను దానిపై ఆధారపడియున్నది. అదే ఫలితమలును తెస్తుంది, వాక్యము ద్వారా అది నీ ప్రేరణయైయున్నది. అది నీకు ఏమి చేస్తుంది?

ఇప్పుడు ఈప్రియమైన నల్లనల్లని బైబిలు, నా హృదయమంతటితో నేను దానిని నమ్ముచున్నాను. అది సత్యము కాని ఎడల అది తప్పైయున్నది. అప్పుడు నేను దానితో చేయునది ఏమియూలేదు. కాని దానిలోని ప్రతిమాట ప్రేరేపించబడియున్నదని నేను నమ్ముచున్నాను. మరియు దానిలోని ప్రతిమాట దేవుని స్వంత మాటయైయున్నది. మరియు వాటిపట్ల మంచి సరైన మనస్సుతో కూడిన దృక్పథంతో, ఆదైవిక వాగ్దానములలో దేనినైనా నెరవేరునట్లు చేయునని నేను నమ్ముచున్నాను.

మరియు దేవుని వాక్యమంతయూ, ప్రతి భాగము చక్కగా కలిపిముడి వేయబడియున్నది. 66 గ్రంథములు వందల సం॥ఎల దూరములో అనేకమంది మనుష్యులు వ్రాసియున్నారు. మరియు కనీసము ఒక్కటి కూడా ఒకదానితో ఒకటి విభేదించదు. వాటిలో ప్రతిదీ సంపూర్ణముగా వున్నది. ప్రపంచమంతటిలో అలాంటి సాహిత్యము వంటిది ఎన్నడూ వ్రాయబడలేదు.

వారు 2000 సంవత్సరములుగా పరలోక ప్రార్ధనను (Lord%µ%s Prayer) మార్పు చేయుటకు ప్రయత్నించుచున్నారు. దాని నుండి ఒక మాట తీసివేసి లేక ఒక మాటను కలిపి దానిని చక్కపరుచుటకు చూస్తున్నారు. నీవు ఏమాత్రము దానిని చేయలేవు, ఓ, అది సంపూర్ణమైయున్నది. అది దేవుని వాక్యమైయున్నది.

బైబిలు ప్రేరేపించబడిన దేవుని వాక్యమని నేను నమ్ముదును (11 తిమోతి 3:16–17) ప్రతిమాట ప్రేరేపించబడినది. ఇది మాత్రమే ప్రేరేపించబడలేదు. ఇది ప్రేరేపించడినది. అది ప్రేరేపించబడినదని నేను నమ్మను. అది అంతయూ ప్రేరేపించబడినదని నేను నమ్ముదును. అది అంతా నిజమైయుండాలి లేక అంతా తప్పుయివుండాలి. మరియు అదంతా కలగలుపుగా వుంటే, అప్పుడు మనము ఏమి చేయాలో మనకు తెలియదు. కాని దానిలో ప్రతిదీ ప్రేరేపించబడినది. అది సత్యము. 'యెహూవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు' అని వ్రాయబడియున్నదాని కొరకు, ఏ క్షణములోనయినా నేను నా ప్రాణమును త్యాగము చేయుటకు పెద్దముగా వున్నాను.

ఇప్పుడు, అది అంతయూ ప్రేరేపించబడియుండాలి లేక అంతయు ప్రేరేపించబడకుండా అయినా వుండాలి. ప్రతిమాట దేవునిచేత ప్రేరేపించబడి వ్రాయబడి యున్నదని నేను నమ్ముచున్నాను. అది దేనికి చెందుతుందో, ప్రతి దానిని కేవలము మనము దాని సరియైన స్థానములో క్రమముగా వుంచినచో చాలును. మరియు మనము దానిని దాని స్థానములో ఉ చినట్లయితే, దేవుడు తన వాక్యమును నదుపుచూ, నిర్వర్తించుచూ మరియు తన వాక్యమును రుజువుచేయును.

ఇప్పుడు, నీవు ఒక మొక్క కన్న గింజను తీసుకొని పొట్టు మరియు బూడిదతో ఉ ంచిన ఒక చిన్న పెట్టెలో ఉంచినట్లయితే, అది పెరగదు, అది పనిచేయదు. ఆగింజ పని చేయుటకు అది సరియైన నేలలో ఉంచవలసియున్నది: అది సరియేనా?

ఇప్పుడు ఒక మనిషి ప్రేరేపించబడి, ప్రేరేపించబడిన వాక్యమును అతడు చదివినపుడు, ఈరెండు ప్రేరేపణలు కలిసి ఒక ఫలితము నిచ్చును. నీవు ఎంత బాగా వాక్యమును చదివినా ఏమీకాదు, నీకై నీవు ప్రేరేపించబడినంతవరకు ఎన్నడు అది నీకు ఏ మంచియూ చేయదు. అది నీ ప్రేరేపణతో వుంటుంది.... వాక్యము ఇది వరకే ప్రేరేపింబడియున్నది.

కాబట్టి, ఈదినమున మనకు ఏమి అవసరమైయున్నదనగా, మనమీద ప్రేరేపణ అవసరము. దేవుడు ఒక క్రొత్త ప్రేరేపణతో మనలను పూడ్చివేయును, తన శక్తిని, తన ప్రేమను, తన్ను తాను మనపై వూదుచున్నాడు. అట్లు అది మనలను బ్రతికించి, ఆయన వాక్యమునకు మనలను మేక్కల్పును. అప్పుడు నీవు అద్భుతములు జరుగుట చూస్తావు. కార్యమలు జరుగుట చూస్తావు. కారణము ఆరెండు ప్రేరేపణలు ఒక్కటిగా ఏకమగుచున్నవి.

మన స్వభావము లోక సంబంధమైన కార్యముల నుండి, పరిశుద్ధాత్మ యొక్క స్వభావములోనికి మార్పుచెందినట్లయితే, దేవుడు తన నిర్ణయమును తీసుకొనును, మరియు ఆయన మన మీద నిలిచియుంటాడు, ప్రేరేపించబడిన విశ్వాసులు ప్రేరేపించబడిన విశ్వాసములోనిది తీసుకున్నప్పుడు ఆరెండు కలిసి ఫలితమును తెచ్చును. అది వాక్యమును జీవింపచేయును. నీ హృదయములో వున్న ప్రేరేపణ వాక్యమును జీవింపచేయును. కారణ.....

నీవు ఒక మొక్కజొన్న గింజను తీసుకుని ఒక బల్లమీద వుంచుము. అది ఎంతగా నునుపు చేయబడియున్నప్పటికీ ఏమికాదు, అది 14 క్యారట్ల బంగారమైనప్పటికి అది ఎన్నడూ మొక్కజొన్నను ఉత్పత్తిచేయలేదు. ఆబల్ల ఎంత చక్కగా ఉన్నప్పటికీ దాని మీద బంగారం ఎంత శుద్ధమైనప్పటికీ, లేక అది ఎంత మంచిగా మొలకెత్తు మొక్కదన్న అయినప్పటికీ ఏమీ కాదు. ఆమొక్కజొన్న ఫలితమును తెచ్చుటకు, చక్కని ఫలించే నేలలో పదవలసియున్నది. ఆమెన్. ఓ, దానిని నేను ఇష్టపడును.

ఈమధ్యనే నేను ఒక వ్యక్తితో మాట్లాడుచుంటిని, అతడు నాతో చర్చించుటకు ప్రయత్నిస్తూ అన్నాడు, 'దేవుడు భూమిని మరియు ఆకాశమును మూడు దినములలో లేక ఆరు దినములలో సృజించాడని చెప్పుటకు నీవు సిగ్గుపడుట లేదా!'.

నేనున్నానను, 'బైబిలు ఆవిధముగానే చెప్పియున్నది'. అతడన్నాడు మంచిది, ఈ ప్రపంచము పుట్టి కొన్ని మిలియన్ల సంవత్సరములై (1 మిలియన్ పది లక్షలు) యున్నదని మాకు ఋజువున్నది. మరియు మేము దానిని ఋజువుచేస్తాం.

నేనున్నాను. 'అది దానితో చేసేది ఏమీ లేదు', అన్నాను. ఆదికాండము 1:1లో అది చెప్పబడియున్నది. 'ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను చూశారా? అంతే. 'అప్పుడు భూమి నిరాకారముగాను శూన్యముగానూ వుండెను. నేనన్నాను. ప్రతి విత్తనము, నాగరికతనుండి, లేక అలాంటిదేదో దానినుండి, అక్కడే ఉంచబడియున్నది. మరియు నీళు దానిమీద ఎత్తివేయబడగానే వెలుగు దానిని తాకియున్నది. ఇప్పుడు చెట్లు సమస్తమును పైకి వచ్చియున్నవి.

అదే మానవునితో కూడా జరిగినది. అది ఒక మాదిరి, ఆ మబ్బు అంతయు తొలగించబడినపుడు, మరియు అక్కడ పడియున్న నిజమైన విత్తనమునకు, బయలు పర్చబడిన సత్యము ఇంకనూ మొలకెత్తవలసి యున్నది. మరియు సువార్త వెలుగు. నిజమైన బయలుపర్చబడిన వాక్యము ద్వారా తాకినపుడు అది జీవించును. దానిలో జీవమున్నది... దానికి బయట అది జీవించలేదు. దానిలో జీవము లేదు.

వారి పేర్లు గొఱ్ఱెపిల్ల జీవ గ్రంథములో జగత్తు పునాదికి ముందే ఉంచబడియున్నవి. వారు నిశ్చయముగా ముందుకు వస్తారు. అందుచేతనే యేసు ఆచివరి విత్తనము వచ్చువరకు తెన మధ్యవర్తిత్వపు పనితో అక్కడే కూర్చునియున్నాడు. ఎప్పుడు తాకవలెనో ఆయనకు ఖచ్చితంగా తెలుసు.

ఇప్పుడు మనము విశ్వాసమును కోల్పోయినట్లయితే, మన మహిమను కోల్పోతాము. మనము విశ్వాసము నుండి తొలగిపోయినట్లయితే అప్పుడు మనము సంఘమును, ఒక తెలివిగల పరిధిలోనికి తీసుకొని వెళతాము. ఎన్నోసార్లు, అది ప్రజల మధ్యలో ఆలోచించబడియున్నది. కారణము, ఒక సంఘము పెద్దగా వున్నప్పుడు, వారు గొప్ప సంఘమును కలిగియున్నప్పుడు, గొప్ప గోపరములు, చక్కగా బట్టలు ధరించి తల దువ్వుకొన్న ప్రజలు, మరియు వారికి ఎక్కువ నిధులున్నాయి. మరియు అలాంటి వాటికి వారు అనీ, ఫలానా సంఘము సామర్థ్యమును కలిగియున్నారు. మనము అనేకసార్లు అది ప్రేరేపణ తప్పక ప్రేరేపించబడినదనీ, అనుకొందాము. కొన్నిసార్లు సువార్త పాలములో గొప్ప జనసమూహములను కలిగిన సేవకులను సూచిస్తూ, అవి ప్రేరేపణకు గురుతులని కొన్నిసార్లు మనము తలుస్తాము. కాని అది నిజానికి సత్యము కాదు. అది మానవ ప్రేరేపణ యైయున్నది.

కానీ, నిజమైన ప్రేరేపణ దేవుని చిత్తమును చేయుట ద్వారా వస్తుంది. అది ఒక్కరైనా లేక చాలా కొద్దిమందైనా. అది పెద్ద సంఘమైనా చిన్న సంఘమైన ఫరవాలేదు. అది పెద్ద వాగ్దాదిగల భోదకుడైనా లేక అ, ఆలు తెలియని ఒక సామాన్య మనిషియైనా ఫరవాలేదు. అది దేవుని వాక్యముచేత ప్రేరేపించబడినదో లేక తెలివితో కూడిన మానవ జ్ఞానముపై ప్రేరేపించబడి, ది అతడు తెచ్చే వర్తమానముపై ఆధారపడియుంటుంది.

ఒక వాగ్దాటిగల భోధకునిబట్టి కొందరు ప్రేరేపించబడవచ్చును. అది దానిని నిజము చెయ్యడు. కొన్నిసార్లు ప్రేరేపించబడుతారు. కారణము ఆమనిషి ఎంతో తర్ఫీదు పొందినవాడు. చివరకు తనే అంశమును చూపిస్తాడు అయినను అది దేవుని యొద్దనుండి వచ్చినట్లు కాదు. చూశారా? అది నిత్యమైన దేవుని శాశ్వితమైన, ధన్యమైన వాక్యము ద్వారా మాత్రమే మనము ప్రేరేపణను పొందగలము, మరియు అది పరిశుద్ధాత్మ ద్వారా ఇవ్వబడియున్నది. విశ్వాసము ద్వారా మనము దానిని పొందుతాము.

ఇప్పుడు ఈగొప్ప మనిషిని చూద్దాము. గుర్తుంచుకోండి తన దినమున చదువుటకు యోబుకు బైబిలు లేదు. అతడు కేవలము ప్రేరేపణ ద్వారా నడిచాడు. దేవుని వాక్యము ఎవరియొద్దకు వస్తుంది, అతడు ఆ ప్రవక్తయైయున్నాడు. అతడు కేవలము ప్రేరేపించబడవలసియున్నది. కారణము అతడు దేవుని ప్రవక్తయైయున్నాడని, అతని స్థానమును ఎరిగియున్నాడు. ఇప్పుడు జరుగవలసిన ఒకే ఒక విషయము, ప్రేరేపణ అతనిని తాకవలసియున్నది. అప్పుడు తాను చెప్పినది జరుగునని అతడు ఎరిగియున్నాడు. ఇప్పుడు జరుగవలసిన ఒకే ఒక విషయము, ప్రేరేపణ అతనిని తాకవలసియున్నది. అప్పుడు తాను చెప్పినది జరుగునని అతడు ఎరిగియున్నాడు. కారణము అది ప్రేరేపణమైయున్నది.

అదే సంఘమైయున్నది. అది క్రమములో వున్నట్లయితే, (క్రమములో ఉంచబడినట్లయితే) అది కేవలము... అది మెథాన్నిష్క్ (యంత్రగతి శాస్త్రము) సిద్ధపర్చుకొన్నది. అప్పుడు మాత్రమే దానికి దైవ మిక్స్ (బల్ల-శక్తి సంపద) కావలసియున్నది. ఈరాత్రి మనము మెకానిక్స సిద్ధపరచి అక్కడ నిలబడినట్లయితే, అప్పుడు మన డైనిమిక్స్ను విడిచిపెట్టబడుటకు, సిద్ధముగా వున్నాము. మరియు దేవుడు మాత్రమే దానిని చేయగలడు. మరియు అవిశ్వాసమును ఆయన నీ హృదయములోనికి విడిచిపెట్టును. అప్పుడు అవిశ్వాసము 'నేను స్వస్థపడియున్నాను' అని చెప్పెను. అప్పుదు పరిస్థితులు ఎలా వున్నప్పటికీ అది ఏబేధమును చెయ్యడు, నీవు ఎలాగైనా స్వస్థపడ్డావు. కారణము విశ్వాసమైయున్నది. విశ్వాసము ద్వారా నీవు స్వస్థపడియున్నావు.

ఇప్పుడు అది నీకు బయలు పరచబడినప్పుడు, నీకు నీవుగా దేవుని వాగ్దానమును పొందియున్నావు.. అది ప్రేరేపణ, మీరు క్రైస్తవులైయుండగా అది మిమ్మును తాకినది. మీకు కనీసము ప్రార్థించుటకు ప్రార్ధనా వరుస అవసరములేదు. నీకు కావలసిన ఒకే విషయము తెరువబడిన హృదయము. అప్పుడు మెకానిక్స్ అన్నీ సిద్ధమయినవి, మరియు ప్రేరేపణలోనికి రానివ్వండి. అప్పుడు ఏదీయూ నీ మనస్సును మార్చలేదు, నీవు దానిని పొందియున్నావు. దానికి బయట అది నీకు మేలు చేయదు. యోబు

ఇప్పుడు గమనించండి, యోబుకు ప్రేరేపణ అనే కాలువ కావలసియుండెను, ఆయన దానిని తెరచియున్నాడు. తన ప్రేరేపణ ద్వారా దేవునితో సంభాషించు కాలువను కలిగియుండెను. దేవుని వాక్యము అతనిలోనికి వచ్చునట్లుగా, అతడు తన్ను తాను బయటకు కదిలించుకొను విధానమును కలిగియుండెను (యోబు 38:1-7), గమనించండి, ప్రజలు తూర్పు నుండియు పడమరనుండియు ఎలా ఆయనను సంప్రదించుటకు వచ్చేవారో చూడండి, ప్రజలు ఆయన కొరకు ఎదురు చూసేవారు. కారణము యోబు చెప్పేది సత్యమైయుండెను. ఆమనిషి సత్యమును చెప్పియున్నాడనివారు ఎరిగియుండెను. కారణము అతడు ప్రవచించనిదే సరిగ్గా నెవేరేది. కాబట్టి ప్రజలు తూర్పునుండి పడమర నుండి ఆయన యొద్దకు వచ్చుచుండిరి.

ఇప్పుడు, కొన్నిసార్లు ఈగొప్ప విశ్వాసమనే నాడులు, సంకట సమయంలోనే తిన్నగా వచ్చును. అది సాధారణముగా సంకట సమయమే దానిలోనికి మనలను తోస్తుంది. ఆసంకట సమయమే యోబును దానిలోనికి త్రోసినది. ఎందుకని? అతడు తన జీవితము యొక్క అంతములో వుందెను. ఆయన పిల్లలు చనిపోయారు, ఆయన ఒంటెలు, ఆయనకున్న సమస్తమునూ నాశనము చేయబడినవి (యోబు 1) అతని స్వంత ప్రాణము, అరికాలు మొదలుకొని నడినెత్తి వరకు భాదగల కురుపులతో మెత్తబడ్డాడు. ఆసంకట కాలములో అతడు తన్ను తాను ముందుకు నెట్టుకొనెను. అక్కడే అతనిని ప్రేరేపణ తాకినది.

ఓ స్త్రీ పురుషులారా, ఈరాత్రి మీచుట్టూ చూచి, మనము ప్రభువు రాకడకు ఎంత సమీపముగా వున్నామో చూడండి. పరిశుద్ధాత్మ బాప్తీస్మమును విడిచిపెట్టి మీరు, ఏదో కొంత అనుభూతిపై ఆధారపడియున్నారు. లేక నీవు ఏదో చేశావు, సాతాను దానిని అనుకరించగలదు. దేవుని వాగ్దానముల వెంబడి మార్గమంతయూ వెళ్ళుటకు, నీవు నిజమైన ఆత్మను నీలో కలిగియుండలేవు. ఒక వ్యక్తి తాను పరిశుద్ధాత్మను కలిగియున్నానని చెప్పుకుంటూ, బైబిల్లోని ఒక్క మాట నిజము కాదని ఎలా త్రోసివేయగలదు? నీవు దానిని చేయలేవు.

నీవు ఎంత భక్తిగల వాడవైనప్పటికీ ఉపయోగము లేదు. నీవు ఎన్ని సంఘములను చెందినప్పటికీ, నీపేరు ఎన్ని పుస్తకములలో వ్రాయబడినప్పటికీ ఉపయోగము లేదు. ఆ నిజమైన పరిశుద్ధాత్మ నీలో వున్నట్లయితే అదే ఈవాక్యమును ప్రత్యక్ష పరిచియున్నది. అప్పుడు ఈఘడియయొక్క వర్తమానమును నీవు చూస్తావు. కారణము దానిని చేసినది. పరిశుద్ధాత్మయే. కాని అక్కడ ఏదో దానిని వెలిగించవలసియున్నది. ప్రేరేపణ నిన్ను తాకవలసియున్నది. నీవు నేలపై నీళ్ళు పోసినప్పుడు, నేలమీద మరియు దానిని తాకుటకు అక్కడ విత్తనము లేనప్పుడు, అది ఎన్నడైనా దేనినయినా ఎలా మొలిపిస్తుంది? అక్కడ మొలిపించుటకు ఏమియూ లేదు. దానిని దేవునిచేత ఎన్నుకోబడిన వారు మాత్రమే చూస్తారు (1 దెస్స 1:4-6, ఎఫెసీ 1:3-4).

నోవహు కాలములో ఎన్ను కోబడినవారు దానిని చూశారు. మోషే కాలములో, బియేసుకాలములో, అపొస్తులకాలములో, లూథరు కాలములో, వెస్లీ కాలములో, పెంతికొస్తు కాలములో వారు చూశారు. కారణము ఆ ప్రేరణ కుమ్మరించబడినప్పుడు భూమిలో ఆవిత్తనము వున్నది. ఇప్పుడును, వధువును ఒక్కటిగా ప్రోగుచేయుటకు ప్రేరేపణను క్రుమ్మరించ బడినప్పుడు, ఎన్నుకొనబడినవారు మాత్రమే దానిని చూస్తారు. యేసు అన్నాడు, 'తండ్రీ! భూమికిని ప్రభువా నీవు జ్ఞానులకును వివేలకును ఈసంగతి మరుగుచేసి, ఆకాశమునకును పసి బాలురకు బయలుపరచినావని నిన్ను స్తుతించుచున్నాను' (మత్తయి 11:25-27) ఇప్పుడు ప్రేరేపణ తాకవలసియున్నది.

ప్రేరేపణ ఆయనను తాకినపుడు, అది దానిని చేసిననది. అప్పుడు ఆయన దానిని కలిగియున్నాడు. ఇప్పుడు మనము కనుగొంటాము. ఈసంకట కాలము వచ్చినపుడు ఒత్తిడి

ముందుకు త్రోసుకొని వెళుతుంది. ఈదినమున చుట్టూ మీరు చూసినప్పుడు, మనము జీవించుచున్న పరిస్థితులను చూడండి. మనము అధునాతన సోదోమగొమెర్రాలో నివశించుటలేదా?

మనము లూథరు యుగములో, వెస్లీ యుగములో, పెంతికొస్తు యుగములో జీవించుటలేదు. పెంతెకొస్తు యుగము కేవలము సంఘములోనికి వరముల పునరుద్ధరణ మాత్రమేయైయున్నది. కానీ, మనము సాయంకాలపు సమయములో జీవించుచున్నాము. వధువు బయటకు పిలవబడు కాలములో మనము జీవించుచున్నాము.

ప్రేరేపణ, నీవు రోగిగావున్నప్పుడు ఆరీతిగానే నిన్ను తాకుతుంది. నీర్సంగ్ భాదించబడుతూయున్నప్పుడు ఆరీతిగానే అది నిన్ను తాకుతుంది. ఏదో నీకు బయలపర్చబడియున్నది, మరియు అది నీకు బయలుపరబడినదని చూస్తావు. నేను స్వస్థపడ్డానని' నీవు పైకి మాట్లాడుతావు. ఎలలో యెమ్ కుంటవాడిని.

అప్పుడు నీవు ఏమి చేయాలో దేవుడు నీకు చెపుతాడు. 'లేచినడుపుము'. ఆమెన్ అప్పుడు అదంతా అయిపోయినది, నీవు ఆరీతిగానే చేసినపుడు, దేవుడు ఆ రీతిగానే చేయును. అప్పుడు నీ ద్వారానే దేవుడు ప్రత్యక్ష పరచబడుట చూస్తావు,

మార్కు 11:23 లో ఏదో వున్నది, 'ఎవడైననూ ఈ కొండను చూచి–నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను'. కానీ నీవు అక్కడ నిలబడి నీ మనస్సులో తడుబడుచూ చెప్పరాదు. దానిని చెప్పుటకు నీవు ప్రేరేపించబడవలసియున్నది. ఆమెన్.

ఇప్పుడు యేసు క్రీస్తు నీ వ్యాధికొరకు చనిపోయాడని నీవు ప్రేరేపణను పొందినపుడు, ఆఘడియలోనే నీకు స్వస్థత వచ్చియున్నది. అది నిజము. యేసు నీపాపముల కొరకు చనిపోయానాడని, పరలోకము నుండి నీవు పొందినపుడు, మరియు దానిని నీవు అంగీకరించినపుడు, అప్పుడు నీకు ఎవరూ ప్రార్ధన చేయనవసరం లేదు.

ఇప్పుడు మనము వాక్యమును బోధించి వాక్యము వివరిస్తాము. కానీ, నీవు వాక్యము. స్వీకరించవలసియున్నది. ఓ. హల్లెలూయా? సోదరుడా, అదే దానిని మండిస్తుంది. నీవు దానిని అంగీకరించినపుడు, (ప్రత్యక్షత), ఇదిగో అదృశ్యమైన లోకములో నుండి ఏదో జారి పడుతుంది. మర్మమైన కాలువ గుండా దొర్లుకుండా నీ ఆత్మలోనికి వస్తుంది. అది చెపుతుంది. బిబి 'ఇప్పుడు నేను దానిని చూస్తాను'. నీ కన్నులు ప్రకాశించును. క్రిందికి వ్రేలాడుచున్న నీ పెదవులు, తిన్నగా నిలబడి నవ్వును. నీ శరీరములో ప్రతి కండరము గంతులు వేయునట్లుండును. ఏదో జరుగబోవుచున్నది. ఏదో... అప్పుడు నీవు ప్రార్ధన వరుసలో వుండవలసిన పనిలేదు. అప్పుడు నీవు దానిని పొందియున్నావు.

కానీ, ఇంకనూ దేవుని వాక్యము గురించి ఒకటున్నది. అది ఎన్నడూ ముసలిది కాదు, కారణము అది దేవుడై యున్నాడు. అది ఎన్నడు ముసలిదికాదు. ప్రతియుగము గుండా ఇప్పుడు ఇంచు మించు 2800 సంవత్సరములకు పైగా ఈదేవుని వాక్యము మనుష్యుల చేత, యాజకులచేత చదవబడుచున్నది. అది ఎన్నడూ ముసలది కాదు. 35 సం?ల నుండి నాకుగా నేను చదువుచున్నాను. నేను దానిని చదివిన ప్రతిసారి మొదటిసారి చూచిన దానికంటే ఏదో క్రొత్త దానిని నేను దానిలో చూచుచున్నాను. కారణము అది ప్రేరేపించబడియున్నది. అది వాక్య రూపములో వున్న దేవుడు చూశారా. అవి దేవుని గుణలక్షణములు. ముందుకు " మాట్లాడుచుండగా పేపరుపై వుంచబడినది.

చూశారా, స్నేహితుడా నీవు నీవు ఏస్థితిలో వున్నావని అప్పుడు నీవు గ్రహించాలి. ఆ కారణము చేతనే ఈటేపు 'సంఘమునకు మాత్రమే అన్నాను (చూశారా). సంఘమునకు మాత్రమే'. నీవు చీకటి నుండి వెలుగులోనికి, మరణము నుండి తిరిగి జన్మించిన అనుభవములోనికి పిలువబడినట్లయితే, నీజీవితమును కనిపెట్టుకొంటూ, లోక సంబంధమైన వాటిని ఒక ప్రక్కకు పెట్టి, ఏది ఏమైనప్పటికీ నీవు క్రీస్తు కొరకు నిలబడుము. అప్పుడు ఏదో జరిగింది. చూశారా? అక్కడ నీలో ఏదో వున్నది. యాకోబువలె ఆకలిగొనుచున్నది, కదులు చున్నది. చూశారా, నీవు ప్రభువతో పెనుగులాడావు. నీవు దాని తరువాత భిన్నముగా నడుస్తావు. నీలో ఏదో భేదమున్నది. నీవు మార్పు చెందియున్నావు. ఇప్పుడు అది....

అది జరుగక మునుపు, అది నీకు ప్రేరేపించబడవలసియున్నది. నేను లెక్క చెయ్యను. నాతల వెంట్రుకలు నానుండి రాలిపోవరకు నేను ఇక్కడనుండి మీకు భోదించవచ్చును. నాకు 90 సంవత్సరములు వచ్చువరకు, నాభుజములు వంగిపోవువరకు నేను మీకు భోదించవచ్చును. మరియు మీరు ప్రతిరోజు వినవచ్చును. దేవుడు నీకు దానిని బ్రతికించనంతవరకు, నీవు ఇంకనూ అదే స్థితిలో యుంటావు.

రెండు రోజులు నేను దీనిమీద చదువుచూ ప్రార్ధన చేయుచున్నాను, చూశారా? నేనన్నాను, 'ప్రభువా, నేను దానిని సంఘమునకు చెప్పనా"? ఏదో చెప్పినది, చెప్పుము. ఆ ఘడియ సమీపమైయున్నది. చెప్పుము'. అతి త్వరలో ఆయన నన్ను లాగివేయబోవుచున్నాడు, కాబట్టి మీరు దానిని తెలుసుకోవాలని నేను కోరుచున్నాను.

అలాగే నిన్ను ప్రవర్తించునట్లు చేయును.

దేవుడు మానవ హృదయంలోనికి పరిశుద్ధాత్మ అనే వ్యక్తిగా (అనగా క్రీస్తు) దేవుడు ఒక దిగివచ్చి నివశించుటకు మునుపు, అతడు మారు మనస్సు పొందవెను. అతడు ఎవరికి చెందినవాడోనని చూపుటకు గానూ, అతడు తప్పక ఆయన నామములో, నీటిలో బాప్తీస్మము పొందవలెను. (అ॥కా॥ 2:37-41) తరువాత అతడు యేసు రక్తములో కడగబడవలసియున్నది. మరియు పరిశుద్ధాత్మ అగ్ని మరియు పరిశుద్ధాత్మ దేవుని

యొద్దనుండి దిగివచ్చి పాపము యొక్క ఆశనంతటిని, లోక స్వభావము నంతటిని అతనిలో కాల్చివేయును. అందుచేత మును గూర్చిన అనుభవ జ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపమును చేసినట్లయితే.. (హెబ్రీ 10:26-27).

అప్పుడు మరలా బైబిలు చెప్పుచున్నది, దేవుని మూలముగా పుట్టినవాడు పాపము చేయదు, పాపము చేయజాలడు, పాపము చేసే మార్గము అతనికి లేదు (యోహాను 3:9, 5:16) ఒకే సమయములో అతడు పాపిగా మరియు విమోచించబడిన వాడుగా ఎలా ఉ ండగలడు? చూశారా? ఓ తన రక్తము ద్వారా ఆయన మనలను విమోచించెను. (ఎఫెసీ 1:7) తన ఆత్మ ద్వారా మనలను శుద్ధిచేసి, తరువాత మనలో జీవించుటకు వచ్చుచున్నాడు. (ఎఫెస్ 2:19-22). అది సంఘము, ఇప్పుడు అది సంఘశాఖ కాదు, సంఘము.

దేవుని చేత సృజించబడిన పరిశుద్ధ రక్తము రక్తము అనగా జీవము. దేవుని సృష్టి, యేసు దేవుని సృష్టికి ప్రారంభమైయున్నాడు (కొలస్సీ 1:13-16) ఓ మీరు దానిని చూశారా? సృష్టిలో దేవుడు చేసినది... ఆయన ఆత్మయైయున్నాడు, బైబిలు చెప్పుచున్నది, ఆయన సర్వ లిస్పృష్టికి అది సంభూతుడై యున్నాడు. ఆయన ఎలా ఆరంభమయ్యాడు, ఒక స్త్రీ యొక్క గర్భములో, అది ఏమిటి?

ఈ గ్రుడ్డి ప్రజలు సర్పము యొక్క సంతానమును ఇక్కడే ఎందుకు చూడరు చూశావా? అవ్వ భూమి మీద ఉంచబడినది. సాతాను ఆమెను ముట్టక పూర్వమే దేవుడు వారితో అన్నాడు. మీరు విస్తరించి భూమినని నింపుడి (అది 1:28) కాని సాతాను లోనికి వచ్చినది. ఆదాము కుమారుడైయుంటే, అపుడు ఆదాము అక్కడే దేవుని నుండి తిన్నగా దిగివచ్చినవాడు. నీవు నీ తల్లిదండ్రుల స్వభావమునే తీసుకొంటారు. మరియు నీవు తిరిగి జన్మించినపుడు నీ పరలోకపు తండ్రి యొక్క స్వభావమును తీసుకొంటావు, నీప్రరలోకపు తండ్రి వాక్యపు గుణలక్షణమైయున్నాడు. లేక నీతండ్రి యొక్క గుణ లక్షణం వాక్యమైయున్నది. నీవు సంఘశాఖల కొరకు వాక్యమును ఎలా త్రోసివేయగలవు?

మరియు ఒక వ్యక్తి దేవుని నుండి పుట్టినపుడు, ఒక దేవుని స్వభావమును కలిగియుండవలసినది. అతడు దేవుని వలె వుండవలసియున్నాడు. అతడు దేవునిని గౌరవించును, అతడు దేవుని వాక్యములో భాగమైయున్నాడు.

=వటవతీవఅ఼వం:

1. దృక్పథము (వైఖరి) మరియు దేవుడు ఎవరు? (50–0815) పేరాE. 25
2. ఆయన స్వరము వినుడి (56–0930) పేరా. 14–17.
3. యేసు లేచెను (56–0405) పేరా. 34
4. మృగపు ముద్ర. పేరా. 15
5. యేసుక్రీస్తు ఒకే రీతిగా ఉన్నాడు (55–0116E. 18)
6. 4వ ముద్ర, ముద్రల పుస్తకం పేజి. 292
7. విశ్వాసం ద్వారా మోషే, పేరా. 17
8. నేను వినియున్నాను ఇపుడు చూచుచున్నాను. పేరా 80–89, 1001–106, 12–128
9. దేవుడు ఏర్పరిచిన స్వస్థతామార్గము. పేరా. 29
10. రూపాంతరపరచు దేవుని శక్తి పేరా. 33
11. వినుట, గుర్తించుట, వాక్యముపై పనిచేయుట పేరా. 154 155

1. విఫలము కాని దేవుని సత్యములు. పేరా. 75–76
2. పగిలిన తొట్టెలు (64–0726E) పేరా 65
3. ప్రశ్నలు–జవాబులు (61–1015M) ప్రశ్న నెం. 157. సి.ఒ.డి. పేజి. 676
4. ఇపుడు చెరలో ఉన్న ఆత్మలు. పేజి 6–9
5. కృపలో ఐశ్వర్యవంతుడైన దేవుడు. పేరా. 51–53
6. ప్రశ్న–జవాబులు (6–0830M) సి.ఒ.డి. పేజి 1075 పేరా 59–61
7. హెబ్రీ 6వ మరియు 7వ అధ్యాయము. పేజి. 266
8. గొర్రెల కాపరులకే ఎందుకు కనబడవలెను? పేరా 199–204
9. నాయకత్వము (65–1207), పేరా 93–95
10. ఒక పరిపూర్ణ మనుష్యుని వ్యక్తిత్వము. పేజి 8, 9, 13
11. పరిశుద్ధాత్మ ఎందుకొరకు ఇవ్వబడెను? పేరా 147 149
12. ముంచుకొచ్చుచున్న తుఫాను. పేరా. 84
13. భవిష్య గృహము పేజి 18–45
14. క్రీస్తు పెండ్లి కుమార్తె యొక్క అదృశ్య ఐక్యత పేజి 34